


**పోరాటాలతోనే చట్టాలు వస్తాయి.. ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయి**

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 21 సెప్టెంబరు , 2026 | పేజీలు : 5

# అవాంఛనీయ ఘటనలు జరగొద్దు

## వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్




**ప్రజాపక్షం/దేవరకొండ/నేరేడుగొమ్ము:** దేవరకొండ మండలంలోని కట్టకొమ్ముతండాలోని భీమనపల్లి చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ఆదివారం ఆయన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్‌తో కలిసి కట్టకొమ్ముతండా భీమనపల్లి చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకూడదని, లైటింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జనం చేసే వినాయకులకు సంబంధించి ఒక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని, కొమ్ముతండా చెరువుకు వచ్చే విగ్రహాలను రిజిస్టర్లో నమోదు చేయాలని, విగ్రహాలు నిమజ్జనం చేసిన వెంటనే పారిశుద్ధ్య కార్మికుల ద్వారా చెత్తను బయటికి తీసివేయాలని, చెత్త కోసం ప్రత్యేకంగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని ఎలాంటి ప్రమాదం సంభవించకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉండచాలని, అలాగే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా తాగునీరు, విద్యుత్ శాఖ ద్వారా నిరంతరం విద్యుత్ అందించాలని, ఏర్పాట్ల సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకూడదన్నారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, డిఎస్పి, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

### చీకటి పడకముందే నిమజ్జనం చేయాలి

దేవరకొండ డివిజన్‌లోని నేరేడుగొమ్ము మండలం, పెద్ద మునిగాళలో వినాయక విగ్రహాల నిమజ్జనం చేసే ప్రదేశాన్ని జిల్లా ఎస్పి శరత్ చంద్రపవార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సందర్శించి నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. పద్ద మునిగాళకు మారుమూల ప్రాంతాల నుండి వినాయక నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉన్నందున గ్రామాల నుండి వచ్చే విగ్రహాలు ఎక్కువసేపు ఊరేగింపులలో చీకటి పడే వరకు ఉండకుండా ముందుగానే నిమజ్జనం చేసుకోవాలన్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోండి




## 22-ఏ భూములపై చర్చకు బిఆర్ఎస్ సిద్ధపడాలి

## రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

# ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే అత్యంత ప్రమాదకారి

## 30 శాతం కమిషన్ల కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారు: మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం

## మోటకొండూర్‌లో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** కాంగ్రెస్ పార్టీ చేతకాని పాలనతో తెలంగాణ ప్రజలు తీవ్రంగా విసిగిపోయారని, మళ్లీ కేసీఆర్ పాలన రావాలని రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు అన్నారు. ఆలేరు నియోజకవర్గం పరిధిలోని మోటకొండూర్ డా. బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం డిసిసి కార్యదర్శి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్, అనంతుల శోభన్ రెడ్డిల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హరీశ్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సునీతా మహేందర్ రెడ్డి, భిక్షమయ్య గౌడ్, పైళ్ల శేఖర్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నేతలు కర్నె ప్రభాకర్, క్యామ మల్లేశం, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కల్లూరి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హరీశ్ రావు మాట్లాడారు. 'ఆనాడు కేసీఆర్ గారిది రైతు సంక్షేమ పాలన అయితే, నేడు రేవంత్ రెడ్డిది రాక్షస పాలనగా మారింది. కేసీఆర్ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ వస్తే, నేడు ఆరు ఏడు గంటలు కూడా సరిగా రావడం లేదు. వోల్టేజ్ సమస్యలు, విపరీతమైన కోతలతో రైతులు అల్లాడుతున్నారు. బొగ్గు లేదనే కుంటిసాకుతో యాదాద్రి, భద్రాద్రి, కొత్తగూడెం ప్లాంట్లలో 3,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని ఉద్దేశపూర్వకంగా నిలిపివేసి రైతుల పొట్ట కొడుతున్నారు.

**చామల కిరణ్, బీర్ల ఐలయ్యలకు సవాల్..**

'భువనగిరి ఎంపీ చామల కిరణ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలకు దమ్ముంటే రాత్రి పూట ఆలేరులోని ఏదైనా సబ్ స్టేషన్ వద్దకు రావాలి. కరెంట్ సరఫరా ఏ విధంగా ఉందో, రైతులకు ఎందుకు విద్యుత్ ఇవ్వడం లేదో బహిరంగ చర్చకు సిద్ధమా? కేసీఆర్ పాలనలో గంట కరెంట్ పోయినా సబ్ స్టేషన్ల వద్దకు వెళ్లిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నేడు రైతులు అల్లాడుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదని' ప్రశ్నించారు. 'సాక్షాత్తూ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి మీద ఒట్టుపెట్టి, ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి దేవుణ్ని, రైతుల్ని దారుణంగా మోసం చేశారు.

**30 శాతం కమిషన్ల ప్రభుత్వం.. 22A పేదల ఆస్తులు సున్నా..**

'ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫైల్ క్లియర్ కావాలంటే 30 శాతం, బిల్లు పాస్ కావాలంటే 15 శాతం కమిషన్లు ఇవ్వాల్సిందే. ఇది ముమ్మాటికీ 30 శాతం కమిషన్ల సర్కార్. మోటకొండూర్, ఆలేరు, భువనగిరి ప్రాంతాల్లో నిరుపేదలు, రైతుల భూములను రాత్రికి రాత్రి 22ఎ నిషేధిత జాబితాలో పెట్టి వారి ఆస్తుల విలువను సున్నా చేశారు. దీనిపై ప్రశ్నిస్తే మనపై బురదజల్లుతున్నారు. అవ్వతాతలకు పెన్షన్ బాకీ పడ్డారు, మహిళలకు రూ. 2500 ఇస్తామన్న హామీ నెరవేర్చలేదు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ ఆపేసి వారి భవిష్యత్తును ఆగం చేశారని' మండిపడ్డారు.

**కేసీఆర్ చావు కోరుకోవడం రేవంత్ వికృత మనస్తత్వం..**

'ప్రాణాలకు తెగించి, చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్. అలాంటి నాయకుడి చావును ముఖ్యమంత్రి హోదాలో ఉండి రేవంత్ రెడ్డి కోరుకోవడం ఆయన అహంకారానికి, రాక్షసత్వానికి నిదర్శనం. చేతకా కచల్లూర్ లో సర్వేనెంబర్ 322, మాసాయిపేటలో 726లో ఆక్రమణకు గురైన అసైన్ భూములను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరమర్తి లింగయ్య, టిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి, మోటకొండూరు మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదయ్య, మాజీ సర్పంచ్ వడ్డే పోయిన శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## ఎండిపోయిన పొలాలను పరిశీలించిన నాయకులు

**ప్రజాపక్షం/పాలకవీడు:** సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీటిని అందించి ఎండిపోతున్న వరి పొలాలను కాపాడాలని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు అన్నారు. ఆదివారం మండలంలోని కల్మటి తండాలో ఎండిపోయిన రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుల సాగునీటి సమస్యపై వెంటనే స్పందించాలని కోరారు. ఆయకట్టు ప్రాంతాలకు సాగునీటిని అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన పంటలు నీరు అందక ఎండిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వినాయకుడ్ని దర్శించుకున్న మాజీ ఎంఎల్‌ఏ రవీంద్రకుమార్



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలోని 18వ వార్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడిని దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని, గణనాథుని ఆశీస్సులు ప్రతి కుటుంబపై ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్‌నాయక్, స్థానిక కౌన్సిలర్ అంజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి విగ్రహ ఏర్పాటు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మాజీ మంత్రి, తుంగతుర్తి, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరూరి యోగానంద చార్యులు అన్నారు. ఆదివారం మండలంలోని కొమ్మాల గ్రామంలో ఆయన విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. దామోదర్ రెడ్డి నియోజక వర్గానికి, గ్రామానికి చేసిన సేవలకు గాను ఆయన విగ్రహ ఏర్పాటు చేసి భవిష్యత్తు తరాలకు ఆయనను గుర్తించేలా విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్, మోరపాక సత్యం, పెసర సతీష్ రెడ్డి, మడ్డి పద్మ పాల్గొన్నారు.



## రైతులకు కరెంటు ఇవ్వలేని ప్రజా ప్రభుత్వం



**ప్రజాపక్షం/నడిగూడెం:** వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టి 22ఎ పేరుతో వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ రంగంగా మార్చే యోచన సిఎం రేవంత్‌ది. రైతులను ఆదుకోకపోతే జాతీయ రహదారుల స్తంభింపజేస్తామని, సబ్‌స్టేషన్‌లను ముట్టడిస్తామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కరివిరాల గ్రామంలోని సబ్‌స్టేషన్‌ను బిఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. కనీసం వ్యవసాయానికి కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం నడుస్తుందని మండిపడ్డారు. అధికారులను నామమాత్రం చేసి ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను క్షేత్రస్థాయి ఉద్యోగుల మీదకు నెడుతూ రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. అధికారులకు రైతుల పట్ల మానవత్వం ఉందని, వారు సహాయం చేద్దామనుకున్నా పై నుంచి ప్రభుత్వం ఎలాంటిచర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోతే కేవలం అధికారులను అడ్డుకోవడమే కాకుండా జాతీయ రహదారులను స్తంభింపజేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎఐకెఎంఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఈనెల 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరిగే అఖిలభారత రైతుకూలి సంఘం 4వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐకెఎంఎస్ డివిజన్ కార్యదర్శి మేకల కనకారావు అన్నారు. ఆదివారం మండలంలోని వెలిదండ గ్రామంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని, యూరియా కొరతను నివారించి రైతులకు సకాలంలో అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు 16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసింది కాని, అన్నదాతల సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ జాతీయ మహాసభలకు రైతులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో చెన్నగాని సాంబయ్య, తాళ్లూరి చిన్న సూర్యం, చెనగాల లక్ష్మయ్య, పర్వతాలు, గండు రాంబాబు, గుండు మల్లయ్య, కమాళ్ల శ్రీను, ముత్తయ్య, రేణుక, నర్సయ్య, రుక్కమ్మ పాల్గొన్నారు.

## రక్త దాన శిబిరం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజా సేవా ప్రస్థానంలో 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంపర్క్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో రక్త దాన శిభిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిభిరాన్ని జిలా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అశోక్‌గౌడ్ ప్రారంభించగా ఈ రక్త దాన శిభిరంలో యువకులు, కార్యకర్తలు పాల్గొని 40 యూనిట్ల రక్త దానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు చురుకైన పాత్రను పోషించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



మురళీధర్‌రెడ్డి, రామచంద్రయ్య, జిల్లా సేవా సంపర్క్ ప్రముఖ్ రుద్రూర్, బిజెపి జిల్లా కోశాధికారి సోమనర్సయ్య, మండల అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, యువమోర్చా అధ్యక్షులు ఉపేందర్, సురేష్, సాయి తేజ, పరమేశ్వరి, సంగీత, బాల్‌రాజ్, వివార్‌రెడ్డి, రేణుక, బాలకృష్ణ, కిషోర్, అవినాష్, నరేష్, సతీష్, సోమన్న, సాయి, నరేష్, శివ, రామకృష్ణ, ప్రవీన్, రాజ్, శివారెడ్డి, సురేష్, శ్రీహరి పాల్గొన్నారు.

## స్నేహానికి నిదర్శనం....సేవా పథంలో నాగిరెడ్డి ప్రయాణం



**ప్రజాపక్షం/గుండాల;** ఒకే పలక పంచుకుని ఒకే బడిలో ఎదగి నేడు ఊరిని నడిపించే నాయకుడిగా ఎదిగిన మన మిత్రుడు మచ్చ నాగిరెడ్డికి హృదయపూర్వక అభినందనలు. బాల్యం అనేది ఒక అందమైన జ్ఞాపకం అని 1989/90 కాలంలో స్కూల్ గోడల మధ్య ఆటపాటల మధ్య చిగురించిన మన స్నేహం నేటికి అంతే స్వచ్ఛంగా, బలంగా ఉందనడానికి ఈ వేడుకే నిదర్శనం అని మన గ్రూప్ నుండి ఒక మిత్రుడు ప్రజా సేవకుడిగా, గ్రామానికి సర్పంచ్‌గా ఎన్నిక కావడం మన మిత్రులందరికి గర్వకారణం. ఎదిగినా ఒదగడమే నిజమైన స్నేహం పదవులు రావచ్చు, పోవచ్చే కానీ చిన్ననాటి స్నేహనికి ఉండే విలువ ఎప్పటికి తగ్గదు అని. సర్పంచ్‌గా గెలిచిన తర్వాత కూడా పాత మిత్రుల ప్రేమను, సన్మానానికి అంగీకరించిన నాగిరెడ్డి నిరాడంబరత అందరికి ఆదర్శం.

## వంట సామగ్రి పంపిణీ

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం రామారం గ్రామంలో మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మబ్బు మహేష్ మానవ సేవే మాదవ సేవా అనే నినాదంతో ముందుకు వెళుతూ ఆదివారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో జరిగే సాముహిక వేడుకలకు ఉపయోగించేందుకు వీలుగా వంట సామాగ్రిని పంపిణి చేశారు. ఉప సర్పంచ్ నవీన్, పరశురాములు, మహేష్, పవన్, పరశురాములు, బిక్షపతి, మల్లేష్, బిక్షం, రవి, నరేష్,



ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన కోదాడ విద్యార్థులు

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని ఎస్ఆర్ఎం సంకల్ప పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో కోదాడకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మాంటిస్సోరీ ప్రేమ్ స్కూల్‌కు చెందిన ఆనస్, ఎస్వీఆర్ గురుకుల పాఠశాలకు చెందిన భానుప్రకాశ్, కీర్తన, ఎస్సార్ ప్రైమ్ స్కూల్ విద్యార్థి ముహాజా ఏకశిలా న్యూవిజన్ స్కూల్ విద్యార్థి ఏకాంక్ష లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి సలీంషరీఫ్ అభినందించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడలతో ఉన్నత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. చదువుతున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ అంజి సిద్దిక్ ఖాజామియా తో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మేరుగుమళ్ళ రాజ్‌కు బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సెలెన్స్ అవార్డు



**ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) :** ప్రాణ దాతలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాలుగా రక్తదాన కార్యక్రమలతోపాటు వివిధ సామాజిక సేవలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న ఆత్మకూర్(ఎస్)కు చెందిన మేరుగుమళ్ళ రాజ్‌కు బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్స్లెన్స్ అవార్డు 2026కు ఎంపికయ్యారు. ఆదివారం ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలో భారత్ రక్తదాన్ సేవ మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును అందజేశారు. సర్వ్ నీడీ ఫౌండర్ గౌతమ్, ప్రపంచ ప్రఖ్యాత రక్తదాత డాక్టర్ సంపత్ కుమార్, యంగ్ ఇండియా బ్లడ్ గ్రూప్ ఫౌండర్ జె.బి బాలులు ఆయనకు ఈ అవార్డును అందజేసి మెమోంటో, శాలువాలతో అభినందించినట్లు అవార్డు గ్రహీత మేరుగుమళ్ళ రాజ్ తెలిపారు. తనకు ఈ అవార్డు ద్వారా గుర్తించడం పట్ల మరిన్ని సేవలు చేసేందుకు స్ఫూర్తినిచ్చిందన్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/యాదాద్రి :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేవైఎం భువనగిరి పట్టణ అధ్యక్షుడు మామిడోజు పవన్ కుమార్ నేతృత్వంలో బస్టాండ్ సమీపంలోని ఎస్ఎస్ఆర్ కాలేజీ ప్రాంగణంలో రక్తదానం శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో 76 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఆపదలో ఉన్న వారికి రక్తం అందించి ప్రాణాలు కాపాడటంలో యువత భాగస్వామ్యం కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాయ దశరథ, జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పద్మతి జగన్మోహన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమార్, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, కౌన్సిలర్లు బండారి స్వర్ణలత, యాస్మి, నల్లమాస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





## బియ్యం అందజేత

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కొమ్మాయి పల్లి గ్రామానికి చెందిన తాండ్ర, యాకమ్మ, అంగిడి అంజయ్య, బూడిద ఐలయ్యలు మరణించడంతో వారి కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మూడు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/వలిగొండ :** వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఏనుగుల ఐలయ్య (41), తండ్రి సత్తయ్య, వ్యవసాయ బావి వద్ద మోటార్‌కు విద్యుత్ సరఫరా కాకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లాడు.ఈ క్రమంలో ఏబీ స్విచ్చు ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు ఏనుగుల శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా పోషణ మాసం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. పోషణ మాసం సందర్భంగా పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జి.వాణిశ్రీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.కృష్ణవేణి, వార్డు సభ్యురాలు పొడుగు భార్గవి సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు మేడి మాధవి, నాయిని అండాలు కానుకట్ల మేఘలత, ఆశ కార్యకర్తలు పొడుగు చంద్రకళ, ఏలూరి కవిత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** ఈడబ్ల్యూఎస్ ఉద్యోగ అభ్యర్థులకు కటాఫ్ మార్కులు 50గా నిర్ణయించి, ఎస్ఐ,కానిస్టేబుల్ నియామకాల్లో అమలు చేయాలని శాసనసభ ప్రాంగణంలో తమ హక్కుల కోసం మాట్లాడిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఫ్లెక్సీ చిత్రపటానికి ఆదివారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏనుగు జ్యోతిరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల విజయరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు రేగట్ట శ్రీనివాస్‌రెడ్డి,మారెడ్డి వెంకట్‌రెడ్డి,వెన్‌రెడ్డి కృష్ణారెడ్డి,జ్యోతి,గాదె పుష్పారెడ్డి, మైనంపాటి అరుణ తదితరులు పాల్గొన్నారు.



## మోదుగుంట గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఫోటో: 20 యాదాద్రి 12 (ఫోటో వాడుకోగలరు.)



**ప్రజాపక్షం/ఆత్మకూరు(యం):** మోదుగుంట గ్రామం నందు ఉచిత మెగా వైద్య శిబిరం భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమం లో భాగంగా 144 వ ఉచిత మెగా వైద్య శిబిరం ఆత్మకూరు మండలం మోదుగుంట గ్రామం నందు నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు గ్రామ ప్రజలకు ఉచితంగా జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద శిబిరం నందు గ్రామ ప్రజలకు బిపి, షుగర్, న్యూరోపతి, బిఎండి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు అందరూ కూడా సద్వినియోగ పరుచుకోవాలి అని తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు 200 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచ్ తెలియజేశారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన దండుమల్కాపురం గ్రామంలో ఆదివారం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపిలోని ఎన్టీఆర్ కృష్ణా జిల్లా తోట్లవల్లేరు మండలం కొమ్మూనూరు గ్రామానికి చెందిన అన్నవరపు నాగరాజు(35) హైద్రాబాద్ లోని జూబ్లీహిల్స్ ప్రాంతానికి వలస వచ్చి వెల్డర్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.మద్యానికి బానిసకావడంతో భార్యభర్తల మధ్య వివాదం కావడంతో భార్య పుట్టింటికి వెళ్ళి అక్కడే ఉంటుంది.హైద్రాబాద్‌లో రోజు వెల్డింగ్ పని దొరకడం లేదని గత కొన్ని రోజుల క్రితం చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామానికి వచ్చాడు. దండుమల్కాపురం గ్రామంలోని వైన్స్ పక్కన ఉన్న చెట్ల పొదల్లో ఓ వ్యక్తి పడి ఉన్నాడని గ్రామస్తుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో 100 పోలీస్ మొబైల్ వాహన పోలీసులు వెళ్ళి చూడగా అప్పటికే మృతి చెందాడు.మద్యం పూటుగా త్రాగడం వల్లనే మృతి చెందాడా..లేక మరే కారణమైన ఉండోచ్చ అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేసున్నారు.మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృ తుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథకుమార్ తెలిపారు.

## ప్రతి గ్రామ పంచాయతీకి రూ.5 లక్షలు విడుదల చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా మైనర్ గ్రామ పంచాయతీలకు రూ.5 లక్షలు, మేజర్ గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎస్‌బీఆర్ గార్డెన్‌లో సర్పంచుల సంఘం జిల్లా కన్వీనర్ బెజ్జం సైదులు(సాయి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా సర్పంచుల చైతన్య సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.పంచాయతీరాజ్ సంస్థల మనుగడను అధికారుల పెత్తనానికి వదిలేస్తున్న తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం2018ను రద్దు చేయాలని కోరారు.73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243, 11వ షెడ్యూల్‌లోని 20 అంశాలకు సంబంధించిన విధులు, నిధులు యథాతథంగా బదలాయించాలన్నారు. గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇన్‌స్టాల్‌మెంట్ ఫండ్ బకాయిలు దాదాపు రూ.500 కోట్లు,15వ ఆర్థిక సంఘం కింద కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన రూ.1090 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ బకాయిలు రూ.2,979 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సర్పంచుల సంఘం జిల్లా కన్వీనర్ బెజ్జం సైదులు సాయి మాట్లాడుతూ ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేయాలని,ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసినట్లు పంచాయతీ విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. సదస్సులో సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ,రాష్ట్ర కార్యదర్శి మందిపల్లి వెంకట్, మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ బత్తుల వెంకట్రాములు గౌడ్, అశోక్ రావు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నాంపల్లి :** మండల పరిధిలోని రెవెల్లి గ్రామంలో ఆదివారం యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బట్టు శ్రీనివాస్ యాదవ్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ నుంచి వచ్చిన నిపుణులైన వైద్య బృందం గ్రామస్తులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించింది.జనరల్ ఫిజీషియన్ ద్వారా జ్వరం, రక్తపోటు (బీపీ),మధుమేహం (షుగర్) తదితర సాధారణ ఆరోగ్య పరీక్షలు,గుండె సంబంధిత సమస్యలకు ఈసీజీ పరీక్షలు నడుము, మోకాళ్ల నొప్పులు,ఎముకలు,కీళ్ల సమస్యలతో బాధపడేవారికి ప్రత్యేక పరీక్షలు,మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక వైద్య సలహాలు పరీక్షల అనంతరం అవసరమైన రోగులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంగూరి సాయిలు, ఆశా వర్కర్ నాగమణి, వార్డు సభ్యులు,స్వయం సహాయక సంఘం అధ్యక్షురాలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.






## రెండు బోర్లు వేయించిన పిఏసిఎస్ చైర్మన్

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలం ముస్తాలపల్లి గ్రామంలో తాగునీరుకు ఇబ్బంది అవుతుందని గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే సూచన మేరకు చందుపట్ల పిఏసిఎస్ చైర్మన్ జీలుగు సతీష్ పవన్ సొంత నిధులతో రెండు బోర్లు వేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంటపాక హేమలత పాండు, ఉపసర్పంచ్ వడ్డే హరికృష్ణ, సింగిల్ విండో బ్యాంక్ డైరెక్టర్ వడ్డే నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్, మండల కార్యదర్శి బీస కృష్ణమూర్తి, దప్పు నాగరాజు పాల్గొన్నారు.

## రెండు 1 హెచ్‌పి మోటార్లు ఏర్పాటు



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని బోయిన్ పల్లి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ భూక్య రజిత రమేష్ నాయక్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం గ్రామంలోని బోయినపల్లి చౌరస్తా వద్ద ఒకటి, ఎస్సీ కాలనీలో మరొకటి చొప్పున మొత్తం రెండు 1 హెచ్పీ మోటార్లను ఏర్పాటు చేసి ఫిట్ చేయించారు. నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్న ఆయా వార్డులను గుర్తించి మోటార్లను ఏర్పాటు చేయడంతో ఆయా వార్డు ప్రజలకు నీటి సమస్య పరిష్కారం కానుంది. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు కొనసాగిస్తామని సర్పంచ్ భూక్య రజిత రమేష్ నాయక్ తెలిపారు. నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న సర్పంచ్కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి(వార్త), ఉపాధ్యక్షుడు షేక్ ఉస్మాన్(ప్రజాపక్షం), ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు(జనంసాక్షి), సంయుక్త కార్యదర్శి సుధగాని నవీన్ గౌడ్(మన తెలంగాణ), కోశాధికారి కంది చంద్రకళ రెడ్డి(ప్రజాదర్బార్), సహాయ కార్యదర్శులు కోల పరశురాములు(నేటి వాస్తవాలు), గట్టిగొప్పుల శ్రీనివాస్(నినాదం) తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలంలోని కొండాపురంలో కొప్పుల శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ భూమిలో కరెంటు షాక్ కొట్టి ఎద్దు మృతి చెందింది ఎద్దు విలువ సుమారు రూ.60000 ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోని నష్టపరిహారం చెల్లించాలని శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



# రక్తదాన శిబిరం

ప్రజాపక్షం/బొమ్మలరామారం : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షులు జూపల్లి సాయి కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఆదివారం రోజున రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినోద్ నాయక్, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేశయ్య మృతికి నివాళులు

ప్రజాపక్షం/నకిరేకల్: మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,మాజీ ఉపసర్పంచ్ సుంకరి కేశయ్య మృతి చెందడంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆయన భౌతికకాయానికి కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి,గాజుల సుకన్య శ్రీనివాస్ సీనియర్ నాయకులు చల్ల జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజాపక్షం/నకిరేకల్ : సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో 135 మంది పేషెంట్లకు కంటి పరీక్షలు చేసి అందులో 81 మందిని శస్త్ర చికిత్సకు సెలెక్ట్ చేసి హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ గర్రె శ్రీనివాసులు,జిల్లా అధ్యక్షులు దేవరశెట్టి శ్రీనివాసులు, సత్యనారాయణ,సభ్యులు పారే పల్లిరంగయ్య,శంకర్,దయానందం,కందగట్ల రఘు,మిట్టపల్లి యాదగిరి, శ్రీధర్, లక్ష్మయ్య, ప్రభాకర్, బ్రహ్మయ్య,పాల్గొన్నారు.

# వైభవంగా గాజుల ఉత్సవం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : సీపీ జై గణేష్ ఉత్సవ కమిటీ, శివాజీ నగర్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం మహిళల గాజుల ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ రోజు మహిళలందరూ పూజలో పాల్గొని గాజుల ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఈ ఉత్సవంలో గుండబోయిన జ్యోతి,కందిమల్ల మంగ, చొల్లేటి లక్ష్మి,రమాదేవి,నీల మాధవి,గుంటి రేణుక,ఇందిర,గుంటి విజయ,తదితర మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.



# రామన్నపేట- పల్లెపహాడ్ రోడ్డు వెంటనే మరమ్మతులు చేయాలి



ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట నుంచి పల్లెపహాడ్ వరకు ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై,అడుగడుగునా భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారినా ప్రభుత్వం, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో దుబ్బాక, మునిపంపుల గ్రామాల సర్పంచులు వినూత్న నిరసన చేపట్టారు. దుబ్బాక గ్రామంలో రోడ్డుపై ఏర్పడిన నీటి గుంతల్లో కూర్చొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేటపల్లెపహాడ్ రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి,వర్షాలు కురిసినప్పుడు వాటిలో నీరు నిలవడంతో గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం,దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహ్ మాట్లాడుతూ, రామన్నపేటపల్లెపహాడ్ రహదారి దుస్థితిపై సంబంధిత అధికారులకు పలుమార్లు సమస్యను తెలియజేసినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి నగేష్, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, మేడి గణేష్,పల్లివాడ ఉపసర్పంచ్ పావిరాల మత్స్యగిరి,శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్,నాయకులు తొలుపునూరి చంద్రశేఖర్,పుట్టల ఉదయ్ కుమార్, గంటెపాక శివ కుమార్,దండిగ నర్సింహ,ఉబ్రాతి నర్సింహ,జోగుల శ్రీనివాస్,గాదె పరమేష్,మేడి భాషయ్య, వేముల మల్లేశం పాల్గొన్నారు.

# రామచంద్రయ్య గౌడ్,యాదమ్మల ప్రథమ వర్ధంతి



ప్రజాపక్షం/మర్రిగూడ: ఖుదాబక్ష్‌పల్లి గ్రామానికి చెందినసిపిఐ సీనియర్ నాయకులు అయితగోని రామచంద్రయ్య గౌడ్, యాదమ్మల ప్రథమ వర్ధంతిని ఆదివారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి స్థూపం వద్ద సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు,గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల నిరంజన్ గౌడ్, వారి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బుర్ర శేఖర్ మాట్లాడుతూ రామచంద్రయ్య గౌడ్ దంపతులు జీవితాంతం పేద ప్రజల పక్షాన నిలిచి,ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు.పార్టీ అభివృద్ధికి,గ్రామంలో సామాజిక చైతన్యానికి వారు చేసిన సేవలు మరువలేనివని అన్నారు.వారి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏరిజాల మహేందర్,శాఖ కార్యదర్శి మేతరి యాదయ్య,అయితగోని జంగయ్య, కృష్ణయ్య,గిరి,కుటుంబ సభ్యులు,పార్టీ కార్యకర్తలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న మాధారం సర్పంచ్ ఎన్నికలో ఓట్ల గోల్‌మాల్




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : కనగల్ మండలం చిన్న మాధారం సర్పంచ్ ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆరోపించారు.శనివారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. పోలింగ్ రోజు 1401 ఓట్లు పోల్ అయితే,నిన్న కోర్టు ఆదేశంతో జరిగిన రీకౌంటింగ్‌లో 1409 ఓట్లుగా చూపించారు.అంటే 8 ఓట్లు అదనంగా వచ్చాయి.అదేవిధంగా పోలింగ్ రోజు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 16 ఉంటే,రీకౌంటింగ్‌లో 6 ఓట్లు మాత్రమే ఉన్నట్లు చూపించారు.10 పోస్టల్ ఓట్లు మాయమయ్యాయి.ఈ లెక్కల తేడాకు ఎన్నికల అధికారులు సమాధానం చెప్పాలి.ఇదే ఓట్ చోరీకి నిదర్శనం అని ఆరోపించారు.దేశంలో ఓట్ చోరీ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడినప్పుడు చిన్న మాధారంలో ఓట్ చోరీ జరగలేదా అని ప్రశ్నిస్తున్నానని అన్నారు. తమకు వచ్చిన సమాచారం ప్రకారం ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగాయన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నాననిఈ ఎన్నికల అవకతవకలకు తనకు సంబంధం లేదని ఏ గుడిలో,ఏ దేవుడి దగ్గర ప్రమాణం చేస్తారో చెప్పాలని,తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. బీజేపీ నాయకులు పిండి పాపిరెడ్డి,పాలకూరి రవి గౌడ్,పరసన బోయిన భిక్షం, పులకరం భిక్షం,కాలం విజయేందర్ రెడ్డి,కొత్త లింగస్వామి పాల్గొన్నారు.

# సంతపురి మృతి సాహిత్య కళా రంగాలకు తీరని లోటు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన కవి, రచయిత,సామాజిక కార్యకర్త సంతపురి నారాయణ రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి ఆదివారం ఉదయం హైదరాబాదులోని ఒక హాస్పటల్లో మరణించాడు. ఆయన మరణం పట్ల జిల్లాలోని కవులు రచయితలు ఆనాటి తెలంగాణ ఉద్యమ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న కాలంలో క్లాక్ టవర్ సెంటర్ లో ఏ కార్యక్రమం జరిగిన ఉద్యమ వార్తలను వాట్సాప్ అభివృద్ధి చెందని ఆరోజుల్లో సైకిల్ పై వెళ్లి స్వయంగా అందించేవాడని కొనియాడారు. ఆయనకు నివాళి అర్పించిన వారిలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,ప్రముఖ సాహితీ వేత్తలు వేణు సంకోజు,మేరెడ్డి యాదగిరి రెడ్డి,ఉమ్మడి జిల్లా జేఏసీ పూర్వ అధ్యక్షులు గుండె వెంకటేశ్వర్లు,భువనగిరి దేవేందర్,బక్క పిచ్చయ్య,సృజన సాహితి అధ్యక్ష, కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్ నివాళులు అర్పించారు.

# 50ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి ప్రకటించాలి

ప్రజాపక్షం/మిర్యాలగూడ: 50 ఫిట్‌మెంట్‌తో రెండవ పీఆర్సీని సోమవారం జరగనున్న ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల జేఏసీ సమావేశంలో ప్రకటించి వచ్చే నెల అక్టోబర్ నుంచి అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.ఆదివారం మిర్యాలగూడలో జరిగిన బంజారా ఉద్యోగుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.2023 జూలై నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీ ఇప్పటికే ఆలస్యమైందని అన్నారు. తక్షణమే మూడు డీఏలు ప్రకటించాలని కోరారు.ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ వివక్ష తగదని, వారికి ఇవ్వాల్సిన వాటిని వెంటనే ఇవ్వాలని కోరారు. చర్చల పేరుతో కాలయాపన చేయడం సహించరాని విషయమని, గత మూడేళ్లలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర నష్టాన్ని చవిచూశారని తెలిపారు.కాలయాపనను ఉద్యోగ, ఉపాధ్యాయులు సహించబోరని, ఉద్యోగులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ప్రభుత్వం గ్రహించి వెంటనే డీఏల ప్రకటనతో పాటు పీఆర్సీని అమలు చేసేందుకు తక్షణ ఆదేశాలు ఇవ్వాలని సూచించారు

# ధర్నాలను జయప్రదం చేయండి




ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : వర్షాభావ పరిస్థితులతో రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 24, 25 తేదీలలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మండల విద్యుత్ కార్యాలయాల ముందు ధర్నాలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డి రైతాంగాన్ని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు కందాల శంకర్ రెడ్డి, కొలిశెట్టి యాదగిరి రావు, దండ వెంకటరెడ్డి, దేవరం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి ఇద్దరికి తీవ్ర గాయాలు



ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : జాతీయ రహదారి సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఆదివారం సాయంత్రం బైక్ అదుపుతప్పి పడటంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు ట్రాఫిక్ జామ్‌లో రోడ్డుపై ఉన్న పెద్ద గుంతలో పడటంతో బైక్ అదుపుతప్పి కిందపడ్డారు. వేగంగా రావడం,గుంతలు కనిపించకపోవడమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.ఈ ఘటనలో ఇద్దరికీ తలకు,చేతులకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే అప్రమత్తమైన పెట్రోల్ బంక్ సిబ్బంది 108కు సమాచారం ఇచ్చి క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.రహదారిపై గుంతలను వెంటనే పూడ్చాలని,ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాపక్షం/మర్రిగూడ: మండలంలోని గణేష్ నిమజ్జన ప్రాంతాలను ఆదివారం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్,ఎంపీడీవో సి.జి. మున్నయ్య, ఎస్ఐ బి.రాంబాబులు కలిసి పరిశీలించారు.నిమజ్జన ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై అధికారులతో చర్చించారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్,జూనియర్ అసిస్టెంట్ రాంబాబు,హోంగార్డు యాదయ్య పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడికి వైభవంగా పూజలు



**ప్రజాపక్షం/నకిరేకల్:** పట్టణంలోని మార్కెట్ రోడ్డు, చీమలగడ్డ, 12వ వార్డు,విద్యానగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం సందర్శించారు. గణనాథుడిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ పిఎసిఎస్ చైర్మన్ నాగుల వంచ వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లింగాల వెంకన్న పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం నల్లగొండ మాజీ శాసన సభ్యుడు కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి జి. జగదీష్‌రెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణ చేశారు.ఆయా మండపాల వద్ద నిర్వాహకులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రలు అందజేశారు.అనంతరం జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలంతా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మేలు కలగాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేగట్టె మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్,సింగం లక్ష్మీ రామ్మోహన్,మారగోని గణేష్, పెరిక యాదయ్య,పేర్ల అశోక్,రత్నగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్‌పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ ప్రత్యేక పూజలను నిర్వహించి, అనంతరం ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు పులిచర్ల ప్రభాకర్, పులిచర్ల ప్రభు, యల్లంల శ్రీకాంత్, అన్న ప్రసాద వితరణ దాత తాడూరి యాదగిరి రేణుక పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని 30వ వార్డు శ్రీనివాసనగర్‌లో మథర్‌తెరిస్సా సేవా యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ వార్షిక గణేష్ నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి.

భక్తులకు అన్నదానం

అనంతరం మథర్ తెరిస్సాసేవా యూత్ ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 30వ వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్‌గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజయవంతంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, కాలనీ మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో పద్మశాలి కాలనీయందు నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కాలనీభక్తులు పూజలు ఘనంగా నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బైకాని ఉమామహేష్ యాదవ్, కైరంకొండ మోహన్, వనం సిద్దేశ్వర్, సంగిశెట్టి పాండు(ప్రజాపక్షం రిపోర్టర్)గడ్డం నరసింహ, గుర్రం శంకరయ్య గుర్రం సత్యనారాయణ,బడుగు శివ,రాపోలు అమర్,బడుగు నారాయణ,జెల్ల గోపాల్, కర్నాటి శ్రీరాములు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాల గొప్పదని సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు కర్ల దామోదర్‌రెడ్డి, దొంగరి శోభన్‌బాబు, కర్నేరామ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/యాదాద్రి** : భువనగిరి పట్టణంలోని స్థానిక ఓంకార్ ఆశ్రమం ఓంకార్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుని కల్యాణ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భగా ఆలయంలో స్వామివారికి వార్డు కౌన్సిలర్ గుర్రాల సంతోష శ్రీనివాసులు ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణోత్సవం సందర్భంగా గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఆదిదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నవితరణను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గునగంటి హేమసతీష్, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి దంతాల సాయినవీన్, దంతాల వీరయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులోని జేబి కాలనీలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన గణనాథునికి శనివారం రాత్రి ప్రముఖ వ్యాపారి దొడ్డి కృష్ణయ్య విద్యావతి దంపతులు, దొడ్డి విద్యాసాగర్ సరిత దంపతులు, తేరటిపల్లి శ్రీనివాస్ శ్రీదేవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. .ఈ పూజా కార్యక్రమంలో జేబి కాలనీ అధ్యక్షుడు దేవేంద్ర స్వామి, హరిప్రసాద్, ఊరే నరేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని చిట్టంపహాడ్ గ్రామంలో ఆదివారం గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక సర్పంచ్ కోరే దేవేంద్ర సైదులు గణపయ్యకు ప్రత్యేక పూజలను కన్నులపండువగా నిర్వహించారు.విఘ్నేశ్వరుడికి అభిషేకాలు, సహస్రనామార్చనలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



**ప్రజాపక్షం/త్రిపురారం:** భక్తి,సేవా భావంతో వినాయక ఉత్సవాలను నిర్వహించాలని నిడమానూరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని అడవి దేవులపల్లి రోడ్డులో వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం భక్తులతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అనుముల వెంకట్ రెడ్డి, పోల గాని సైదులు,కొండ మనోహర్,కిలారి సైదులు,గోవింద్,కరుణాకర్,వెంకటేశ్వర్లు,లక్ష్మారెడ్డి,శివ,రవి,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/త్రిపురారం:** వినాయక నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని గణేష్ ఉత్సవాలలో భాగంగా విద్యానగర్ కాల నీలో గణేష్ మండపం వద్ద శ్రీమాన్ జీడిగంటి నరేందర్ రాజ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు శ్రీ లక్ష్మీ గణపతి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరిత,భవాని, మాధవి, కలమ్మ, సరోజ,నాగలక్ష్మి,అరుణ, సరిత తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పట్టణంలోని కృష్ణకాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుడికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ లు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. లంబోదరుడి ఆశీస్సులు కాలనీవాసులపై ఉండాలని, కాలనీ వాసుల విఘ్నాలు తొలగిపోవాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు ధనవత్ నానిక్య నాయక్, హనుమ నాయక్, మత్రు నాయక్, శివకుమార్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్,తిరుపతి నాయక్ పాల్గొన్నారు.



## శివరాంకు అభినందనలు

**ప్రజా పక్షం/నకిరేకల్** : కాంగ్రెస్ ఎస్‌సి సెల్ మండల అధ్యక్షునిగా నియమితులైన ఇమ్మడపాక శివరాంను ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం తన నివాసంలో శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఎస్‌సి సెల్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాదగోని కొండయ్య, పట్టణ అధ్యక్షుడు లింగాల వెంకన్న,చందుపట్ల సర్పంచ్ దిగోజు వెంకటాచారి పాల్గొన్నారు.

## విజిలెన్స్ దాడులు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని అజిలాపురం గ్రామ శివారులో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయ పరిసర అటవీ ప్రాంతంలో అక్రమ కలప తరలింపుపై విజిలెన్స్ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించారు.గత కొన్ని రోజులుగా రాత్రి వేళల్లో గుర్తు తెలియని వ్యక్తులు అడవిలోని విలువైన కలపను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో విజిలెన్స్ డీఆర్వో శశిధర్ రావు ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు దాడులు చేశారు. కలప తరలిస్తున్న వ్యక్తులను పట్టుకొని, వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## మిస్సింగ్ కేసు నమోదు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల పరిధిలోని ఎర్రగండ్లపల్లి గ్రామానికి చెందిన తోకల లక్ష్మి (34) శనివారం ఉదయం నుంచి కనిపించకుండా పోయిందని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం లక్ష్మి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆమె భర్త యాదయ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఆమె ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని ఎస్‌ఐ బి.రాంబాబు తెలిపారు.ఈ మహిళ ఆచూకీ తెలిసిన వారు వెంటనే 8712670231 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## రమేష్ నాయక్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం చెరుకుపల్లి గ్రామ పంచాయతీలో కొలుదీరిన గణనాథున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొనాలని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్‌నాయక్‌ను ఆదివారం గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. వింజమూరి వెంకటేష్, చిన్న, సాయి, ఉపేందర్, బార్గవ్, ముత్యాలు, బన్నీ, అంజి, శివ, నరేష్, చింటూ, నిరంజన్ ఉన్నారు.